ఐఐటీ పరీక్షల్లో కోడ్గల్ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులకు ఐఐటీ మద్రాస్ గుర్తింపు, - అభినందించిన కలెక్టర్ విజేయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 31,ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుగల్ ఆరుగురు విద్యార్థులు ఐఐటీ మద్రాస్ నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్‌లో ప్రతిభ కనబరచారు. ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా 10వ తరగతి విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్" కోర్సును ఎనిమిది వారాలపాటు ఆన్‌లైన్ ద్వారా పూర్తి చేశారు. తదుపరి నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఐఐటీ మద్రాస్ సర్టిఫికెట్‌లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్‌కుమార్ సమక్షంలో విద్యార్థులు సర్టిఫికెట్‌లను కలెక్టర్ కార్యాలయంలో అంద చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు ఐఐటీ స్థాయి శిక్షణలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడం అభినందనీయం. ఐఐటీ మద్రాస్ స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక అవగాహన పెరుగుతోందని తెలిపారు. ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయం. ఇలాంటి అవకాశాలు ప్రతిభావంతమైన విద్యార్థులకు అందించాలన్నారు. జడ్చర్ల ఎంఈఓ మంజులాదేవి హెడ్‌మాస్టర్ మారేపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శశిధర్, మల్లికార్జున్, తాహేర్ విద్యార్థులు అంబికా, సుప్రియ జయశ్రీ, గీత, శశికుమార్, శ్రీధర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

శ్రీ కురుమన్న స్వామి సన్నిధిలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

శ్రీ కురుమన్న సన్నిధిలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

చిన్న చింతకుంట, అక్టోబరు 31 ప్రభాతవార్త : పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామిని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న శుక్రవారం శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు. అంతకుముందు కొండపైగల ముఖద్వారం వద్ద ఆలయ అర్చకులు ఎమ్మెల్సీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా స్వామివారి ప్రధానాలయంలో శ్రీ కురుమూర్తి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి ఎమ్మెల్సీకి శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆలయ విశిష్టతను వివరించారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. స్వామి వారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు సంతోషంగా జీవించాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈయన వెంట టిఆర్పి నేతలు, పాలక మండలి సభ్యులు నాగరాజు, కమలాకర్ పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

అటెండెన్స్ పటిష్టంగా

అమలు చేయాలి...!

ఎఫ్.ఆర్.ఎస్ అటెండన్స్‌పై సమీక్ష నిర్వహించాలి : కలెక్టర్

వనపర్తి, అక్టోబరు 31 ప్రభాతవార్త: అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అటెండెన్సిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్ఆర్ఎస్ (ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం) అటెండన్స్ పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి విద్యా శాఖ సెక్రటరీ యోగితా రాణా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్‌ఘని, ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి అంజయ్యతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ అన్ని జిల్లాల కలెక్టర్‌లు తమ జిల్లాల్లో మండలాల వారీగా ఎఫ్ఆర్ఎస్ అటెండన్స్ పై సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలల్లో ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. యూ డైస్ పోర్టల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ డేటా అప్డేషన్ పెండింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన బోధన చేసేందుకు క్లస్టర్ మీటింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. పీఎం పోషన్ పథకంలో భాగంగా నిర్దేశించిన కార్యక్రమాలను అమలు చేయడంలో మెరుగు పడాలని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్ఆర్ఎస్ అటెండన్స్ పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. పీఎం పోషన్ పథకం అమలు ఆశించిన స్థాయిలో లేకపోవడం, అక్టోబర్ నెలలో జిల్లా విద్యా శాఖ అధికారి ఒక్క పాఠశాల విజిట్ కూడా చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులు పని తీరు మెరుగు పరచుకోవాలని, నిరక్ష్యం వీడకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లాలో ఏయే స్కూల్స్‌లో టాయిలెట్స్, కాంపౌండ్ వాల్స్, కిచెన్ షెడ్స్ లేవో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా స్కూల్స్ కి గ్యాస్ కనెక్షన్ ఇచ్చే ఏర్పాట్లు ముమ్మరం చేయాలని ఆదేశించారు. సమావేశంలో విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లకు మాస్టర్‌ప్లాన్

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

- అమృత్ 2.0 కింద మున్సిపాలిటీ ఎంపిక
- మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై మొదటి కన్సల్టేటివ్ వర్క్‌షాప్
- 20ఏండ్ల భవిష్యత్తు అవసరాలకు అంచనా
- వివిధ శాఖలు సమన్వయంతో సమాచారం అందించాలి
- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 31, ప్రభాతవార్త : అమృత్ 2.0పథకం క్రింద జి.ఐ.ఎస్. ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలని, ఇందు కొరకు అవసరమైన వివరాలను సంబంధిత శాఖల అధికారులు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో(కలెక్టరేట్) డి.టి.సి.పి. సంయుక్త సంచాలకులు, అమృత్ 2.0 నోడల్ అధికారి అశ్విని, సంబంధిత శాఖల అధికారులకు, మున్సిపల్ కౌన్సిలర్ లకు,వివిధ శాఖల అధికారులకు జడ్చర్ల మాస్టర్ ప్లాన్ రూపకల్పన అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మొదటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి ఐ ఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలని,మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు అవసరమైన సమాచారం వివిధశాఖలు నవంబర్ 7లోగా అందించాలని అన్నారు. పట్టణ ప్రస్తుత స్థితిని అర్థం చేసుకోవడానికి, 20 సంవత్సరాల వరకు భవిష్యత్తు అవసరాలు అంచనా వేయడానికి ప్రాదేశిక వివరాలను సేకరించాలని తెలిపారు. డిజిటల్ మ్యాపింగ్ లో డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి భూ వినియోగ మ్యాప్లు రూపొందించవచ్చని, నూతన డేటాను ఎస్ ఆధారిత ప్లాన్లను నవీకరించవచ్చని, తద్వారా అభివృద్ధి ప్రతిబింబించేలా అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. సమగ్ర ప్రణాళిక ద్వారా భవిష్యత్తు అభివృద్ధికి భూ వినియోగం, భవన నిర్మాణం, రవాణా, వివిధ రంగాల అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. 2051 సంవత్సరం నాటికి జనాభా మరింత పెరిగే అవకాశం ఉందని, జనాభా ప్రాతిపదికన ప్రజలకు అవసరమైన ఇండ్లు, త్రాగునీరు, రహదారులు, ఇతర సదుపాయాలు ప్రణాళికా బద్ధంగా అందించేందుకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని తెలిపారు. ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా, ఉద్యానవనాలు, పచ్చదనం అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడం, వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జడ్చర్ల పట్టణ పరిధిలో డ్రోన్, సోషియో ఎకనామిక్ సర్వే పూర్తి చేయడం జరిగిందని, ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయి సర్వే, గ్రౌండ్ ట్రూతింగ్ కార్యకలాపాల సమయంలో అవసరమైన మద్దతును అందించాలని అన్నారు. సంబంధిత కార్యకలాపాల నిర్వహణలో మున్సిపాలిటీలో పబ్లిక్ నోటీస్ జారీ చేయాలని, సర్వే కార్యకలాపాల సమయంలో కన్సల్టెంట్ లకు అవసరమైన సహాయం అందించాలని తెలిపారు.మున్సిపాలిటీల పరిధిలో రూపొందించే జిఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సమర్థవంతంగా తయారు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్.పి.రత్నం, జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ కావేటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ లక్ష్మి రెడ్డి,ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి

ఎడ్యుకేషన్ హబ్‌గా నాగర్‌కర్నూల్

- ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుంటా
- ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 31 ప్రభాతవార్త: ఎడ్యూకేషన్ హబ్‌గా నాగర్‌కర్నూల్ జిల్లాను మారుస్తామని, సమస్యలు లేని విద్యా రంగ వ్యవస్థను తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోదర్‌రెడ్డి పేర్కొన్నారు. పిఆర్‌టియు టిఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా సర్వసభ్య సమావేశం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దొడ్ల సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోదర్‌రెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్‌లు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పీఆర్‌టీయూ ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పిఆర్‌టియు టిఎస్ నాయకులు కలిసి వస్తే ముందుండి ముఖ్యమంత్రి దగ్గరికి తీసుకెళ్లి అన్ని సమస్యలను పరిష్కరించుటకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. మనమంతా ఒకే కుటుంబ సభ్యుల వలె కలిసి ఉందామని తెలిపారు. మా మొదటి ప్రాధాన్యత విద్యారంగమని, సమాజంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాలల్లో ఎలాంటి సమస్యలు లేకుండా పనిచేసినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ మాట్లాడుతూ 2010 కంటే పూర్వము నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేకుండా నిర్ణయం వచ్చేలా సంఘం కృషి చేస్తుందని తెలిపారు. డిసెంబర్ 9 వరకు పీఆర్సీ ప్రకటించకపోతే ఉద్యమ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు బిచ్యానాయక్, జిల్లా మాజీ అధ్యక్షుడు బలమూరు రామచంద్రరావు, జిల్లా మాజీ అధ్యక్షుడు సూర్య శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు ప్రాథమిక కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

నేల వాలిన ఆశలు..

తుఫాన్ దాటికి అన్నదాత విలవిల

దేవరకద్ర, అక్టోబరు 31 ప్రభాతవార్త: జిల్లాలోని దేవరకద్ర, కొకుంట్ల, మండలలో మెంతా తుఫాన్ కారణంగా రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తుంది. గత రెండు రోజుల నుండి తుఫాన్ దాటికి దేవరకద్ర, కొకుంట్ల మండలల అన్నదాతలు విలవిలలాడుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట పది రోజుల్లో చేతికొస్తది అనుకున్న సమయంలో అకాల వర్షాలతో వరిపంట నీటిపాలైంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి కొకుంట్ల, దేవరకద్ర మండలాలలో దాదాపు 80 ఎకరాల వరకు వరి పంట నీటిపాలు కావడంతో తీవ్రంగా నష్టం వాటిల్లింది. కొకుంట్ల మండలానికి చెందిన పాపిగాని లక్ష్మణ్ 6 ఎకరాల పొలంలో వేసిన వరి నేల మీద పడడంతో వడ్లు మొలకెత్తుతున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అధికారులు స్పందించి పంట నష్టపోయిన రైతుల వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నష్టపరిహారం అందించి, ఆదుకోవాలని కొకుంట్ల మండల అన్నదాతలు కోరుకుంటున్నారు.

వరిపంట నేలవాలడంతో దిగాలు చెందుతున్న రైతు

నైపుణ్యాల వికాసమే లక్ష్యం

కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఊట్కూర్ ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ

ఊట్కూర్, అక్టోబరు 31 ప్రభాతవార్త : విద్యార్థులు తమ సామర్థ్యాలను పెంపొందించుకునేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. ఊట్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక సిపిఎస్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హెచ్ఎంను పాఠశాల వివరాలు అడిగి తెలుసుకొని, విద్యార్థుల సామర్థ్యాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. తరగతి గదిలో నాలుగో తరగతి విద్యార్థులకు గణిత ఉపాధ్యాయురాలిగా మారి బోర్డుపై ప్రశ్నలు అడిగి, విద్యార్థుల నుండి జవాబులు రాబట్టారు. తరువాత రెండో తరగతి విద్యార్థుల జాలిఫానిక్స్ కార్యక్రమంలో భాగంగా ఆంగ్ల భాషా నైపుణ్యాన్ని పరిశీలించారు. యంగ్ ఓరేటర్ క్లబ్ కార్యక్రమంలో విద్యార్థుల పిక్చర్ రీడింగ్ ప్రదర్శనను కూడా వీక్షించారు. కలెక్టర్ పాఠశాల రికార్డులను పరిశీలించి, విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. హాజరుశాతం పెంపు కోసం చర్యలు తీసుకోవాలని హెచ్ఎంను ఆదేశించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్వాడీ 4, 12 సెంటర్లను కూడా తనిఖీ చేశారు. టీచర్ ఆలస్యంగా రావడంపై వివరణ కోరగా, ఆమె మీటింగ్ కారణంగా ఆలస్యమైందని తెలిపారు. జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, సిఎంఓ రాజేంద్ర కుమార్, మండల విద్యాధికారి మాధవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కుసుమ ఉన్నారు.

విద్యార్థులను పరీక్షిస్తున్న కలెక్టర్

శ్రీశైలం ఒక గేటు ఎత్తివేత

884 అడుగులకు చేరిన నీటిమట్టం

27937 క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదు

జూరాలకు స్వల్పంగా ఇన్‌ఫ్లో

పవర్ హౌజ్ ద్వారా 46,211 క్యూసెక్కులు విడుదల

4

మొక్కవోణి దీక్షతో పోరాడిన మహనీయుడు

- యువత పటేల్ చరిత్ర తెలుసుకోవాలి
- ఎంపీ డీకే అరుణ
- ఘనంగా జాతీయ సమైక్యతా దివస్
- మహబూబ్‌నగర్‌లో 2కే రన్ ఫర్ యూనిటి
- పాల్గొన్న కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ జానకీ

ర్యాలీలో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ, కలెక్టర్ , ఎస్పీ

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 31,ప్రభాతవార్త: దేశ సమైక్యత కోసం మొక్కవోణీ దీక్షతో పోరాడిన మహనీయుడు సర్దార్ వల్ల భాయ్ పటేల్ అని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి (జాతీయ సమైక్యతా దినోత్సవ) వేడుకల్లో భాగంగా శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లో నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ 2కే రన్ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎంపీ అరుణ ముఖ్య అతిథిగా పాల్గొన విజయేందిర బోయి, ఎస్.పి.డి జానకి లతో కలిసి స్టేడియం గ్రౌండ్ లో 2కిలోమీటర్ల (రన్ ఫర్ యూనిటీ) రన్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏక్ భారత్ ఆత్మ నిర్భర్ భారత్ సాధనే మనందరి లక్ష్యం అన్నారు. అప్పుడే సర్దార్ పటేల్ ఆశయాలు సాధించినట్లు అవుతుందన్నారు. 1948 సెప్టెంబర్ 13న పటేల్ చేసిన ఆపరేషన్ పోలో తోనే స్వతంత్ర సంస్థానాలు బారత దేశంలో విలీనం జరిగినట్లు అన్నారు పటేల్ గారి పోరాటంతోనే తెలంగాణ ఇవాళ భారత వదేశంలో ఉందని అన్నారు అందరికి 1947 లో స్వతంత్రం వస్తే.. మన తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17 విమోచన కలిగిందనని,. వల్లభాయ్ పటేల్ తోనే సాధ్యమైనట్లు తెలిపారు. పటేల్ సమైక్యత నినాదమే మనకు ఈరోజు స్వేచ్ఛ స్వాతంత్రాన్ని ఇచ్చిందని అన్నే. అందుకే ఆ మహనీయున్ని మనమంతా గుర్తుంచుకోవాలి, రుణపడి ఉండాలని ఆమె అన్నారు ప్రతి విద్యార్థి, ప్రజలు, యువకులు సర్ధార్ పటేల్ గురించి వారి జీవిత చరిత్రను తెలుసుకోవాలని అన్నే అప్పుడే ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు అడ్డుకోగల్గుతాము, అ మహనీయుని ఆశయాలు సాధిస్తాం అని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి ఏక్తా దినోత్సవం గా జరుపుకుంటున్నట్లు తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఫలితంగానే దేశం సమైక్యంగా ఉందని,దేశ స్వాతంత్రం,సమగ్రత సమైక్యత కోసం కృషి చేసిన మహనీయుని స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. మహబూబ్ నగర్ లోని స్టేడియం గ్రౌండ్ నుంచి మొదలైన ఈ రన్ ఫర్ యూనిటీ 2కే రన్ అంబేద్కర్ సర్కిల్, అశోక్ టాకీస్, ఓల్డ్ బస్ స్టాండ్, క్లాక్ టవర్ వరకు సాగింది ఆద్యంతం.. ఆకట్టుకునేలా దేశ సమైక్యతను చాటేలా నిర్వహించిన ఈ ..రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం దారి పొడవునా డప్పు చప్పుళ్ళు, దేశ భక్తి పాటలు, జై భారత్ నినాదాలతో అద్యంతం ఆకట్టుకునేలా సాగింది స్పెషల్ ఎట్రాక్షన్ గా.. ఈ రన్ ఫర్ యూనిటి కార్యక్రమంలో డప్పు కళాకారుల ఆట పాటలు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి సమైక్యత రన్ లో స్వచ్ఛందంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం అధికారికంగా నిర్వహించిన ఈ రన్ లో జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి, యూత్ కో ఆర్డినేటర్ కోటా నాయక్, యూనివర్సిటీ విద్యార్థులు, పలు ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాల విధార్థులు యువకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

వార్త
విలేకరులు కావలెను
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విలేకరులుగా పనిచేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నాము. ఆసక్తి గల అభ్యర్థులు తమ యొక్క బయోడేట సమర్పించగలరు.
ఈ క్రింది డేట్ లైన్‌లకు అభ్యర్థులు కావలెను
నారాయణపేట జిల్లా :
- నారాయణపేట రూరల్
- మరికల్
- కోస్గి

జోగులాంబ గద్వాల జిల్లా :
- గద్వాల టౌన్,రూరల్
- ధరూర్, కేటిదొడ్డి, గట్టు ,ఎర్రవల్లి
- మానవపాడు,ఉండవల్లి,రాజోళి

ఫోన్ నెంబరు : 9441615424

రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు

మార్కెట్ కమిటీ చైర్మన్ వెల్లడి

గుంటిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఆత్మకూర్ అక్టోబర్ 31, ప్రభాతవార్త : ఆత్మకూరు మండలంలోని జూరాల మరి యు గుంటుపల్లి గ్రామాలలో శుక్రవా రం రోజు ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా ఎంపీడీవో శ్రీపాదూ తదితరులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిడి శ్రీహరి ఆదేశానుసారం రైతులకు అందుబాటులో ఉండే విధంగా కొనుగో లు కేంద్రాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు రైతుల నుంచి ధాన్యం సేకరించి రైతులకు సహాయపడేందుకు చర్యలు తీసుకుంటున్నా మని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వరి ధాన్యం క్వింటాలకు 500 రూపా యల బోనస్ చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్న తరుణంలో రైతులు ధాన్యాన్ని దూర ప్రాంతాలకు తరలించకుండా కట్టకింది గ్రామాలలో రైతులకు అందుబాటులో ఉండే విధంగా మరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వరి ధాన్యం కొనుగోలు విరువాకులు పారిజాత శ్రీనివాసులు వెంకటేష్ తదితరులతో పాటుగా ఆత్మకూరు సింగిల్ విండో డైరెక్టర్ గుంటుపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

అమిస్తాపూర్ డ్రైడే

అమిస్తాపూర్ ఆరోవార్డులో డ్రైడే నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ , ఉద్యోగులు

భూత్పూర్,అక్టోబర్ 31,ప్రభాతవార్త : ప్రతీ శుక్రవారం భూత్పూర్ మున్సిపాలి టీ నిర్వహించే ఫ్రైడే డ్రైడేలో భాగంగా మున్సిపాలిటీ పరిధి లోని ఆరోవార్డు అమిస్తాపూర్ మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఉద్యోగులు,సిబ్బంధి,పారిశుద్ధ్య కార్మికులు డ్రైడే నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డులోని డ్రైనేజీ కాల్వలలో డీడీటిని చల్లి పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేశా రు.రొడ్డుపై ఉన్న చెత్తను తొలగించడంతో పాటు రోడ్డుకిరువైపుల ఉన్న చెట్లను తొలగించారు.నీరు నిల్వ ఉన్న ప్రాంతాల లో డిడిటీ స్ప్రె చేయించారు.ఈ సంద ర్భంగా కమిషనర్ నూరుల్ నజీబ్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతేనే మనంద రం ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు.సాధ్యమైనంత వరకు పాత టైర్లు,పాతవస్తువులు,నిల్వ ఉండే నీటిని ఎప్పటిప్పుడు తొలగించి శుభ్రంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ నూరుల్ నజీబ్‌తో పాటు సూపరిన్‌టెండెంట్ నర్సింహులు ఇతర ఉద్యోగులు రాజశేఖ ర్,చీపుర్ల శ్రీనుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకు లు కెండ్యాల రాజేష్,మట్టి ఆనంద్,ఆగిరి రవి,కెండ్యాల మశ్చేందర్‌తో పాటు ఆర్పీలు,అంగన్‌వ్వాడీ కార్యకర్తలు,ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి..

ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న నాయకులు

ఆత్మకూరు అక్టోబర్ 31, ప్రభాతవార్త: భారత మాజీ ప్రధాని దివంగత నేత శ్రీమతి ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని ఆత్మకూరు మా ర్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా ఆత్మ కూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ తదితరులు కొనియాడారు. ఇం దిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్ట ణంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ దేశంలోని బ్యాంకులను జాతీయం చేసి గరీబీ హఠావో నినాదంతో పనిచేసి న ఇందిరా గాంధీ నేటికీ స్ఫూర్తిదాయ కంగా నిలిచారని వారు పేర్కొన్నారు. దేశం పలు సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న సమ యంలో ఇందిరాగాంధీ సహసోపేతం నిర్ణయాలు తీసుకొని దేశాన్ని రక్షించిన ఘనత ఇందిరాగాం ధీకే దక్కుతుందని వారు కొని యాడారు అనంతరం ఇందిరాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నలగొండ శ్రీనివాస్ భక్త నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ కాంగ్రెస్ నాయకులు దామోదర్ మహేష్ గణేష్ వెంకటేష్ కరంలాల్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు 24 గంటలు సేవలు అందించాలి

ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర మాట్లాడుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అజయ్

అమరచింత అక్టోబర్ 31, ప్రభాతవార్త: అమరచింత ప్రభుత్వ వైద్యశాలలలో రోగులకు 24 గంటల సేవలు అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ అజయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డిఎంఆర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అనంతరం ఆయన మాట్లాడుతూ, అమరచింతలో డిఎంఆర్ ప్రభుత్వ వైద్యశాలను పి హెచ్ సి సెంటర్ గా మార్చి రోగులకు 24 గంటలు వైద్యం కల్పిస్తామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు, దామోదర రాజనర్సింహ హామీ ఇచ్చి ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకే అమలు కావడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరచింత మండలం తోపాటు మున్సిపాలిటీ ఏర్పడిన రోగులకు వైద్య సౌకర్యం లేక ఇతర ప్రాంతాలకు వెళుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర మంత్రులు ఇచ్చిన హామీలను అమలుచేసి ప్రభుత్వ వైద్యశాలలో 24 గంటలు వైద్య సేవలు కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. డిఎంఆర్ ప్రభుత్వ వైద్యశాలలో సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు, శంకర్, మహమూదా బేగం, ఆనంద్, రామ్మూర్తి, నసీర్, రాజు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ఫీజు చెల్లింపు

వనపర్తి, అక్టోబరు 31 ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపు గడువు తేదీలను ఇంటర్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య ప్రకటించారు. మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం రెగ్యులర్, ఫెయిల్ అయిన విద్యార్థులు (జనరల్, ఒకేషనల్ విభాగాలు రెండూ), మార్చి 2026లో జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరు కావడానికి పరీక్ష ఫీజును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా రేపటి నుండి నవంబర్ 14 తేదీ వరకు, రూ.100ల అపరాధ రుసుముతో 16 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు, రూ.500ల అపరాధ రుసుముతో 26వ తేదీ నుండి డిసెంబర్ 1 వ తేదీ వరకు, రూ. 1000ల అపరాధ రుసుముతో డిసెంబర్ 3 నుండి 8 వ తేదీ వరకు రూ. 2000 ల అపరాధ రుసుముతో డిసెంబర్ 10 నుండి 15 వ తేదీ వరకు, చెల్లించవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య తెలిపారు. విద్యార్థులు చివరి తేదీ వరకు ఆగకుండా వీలైనంత త్వరలో ఫీజులు చెల్లించాలని డీఐఈఓ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలల యాజమాన్యాలు బోర్డ్ నిర్దేశించిన ఫీజులు మాత్రమే వసూలు చేయాలని తెలిపారు.

విద్యుత్ షాక్‌తో ముగ్గురికి గాయాలు

ఒకరి పరిస్థితి విషమం

గాయపడ్డవారిని 108లో తరలిస్తున్న దృశ్యం

బిజినేపల్లి, అక్టోబరు 31 ప్రభాతవార్త: మండల కేంద్రంలో భవన నిర్మాణ పనుల్లో ఉన్న కార్మికులు విద్యుత్ షాక్ గురైన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. డిసిసిబి బ్యాంకు పక్కన నిర్మాణంలో ఉన్న ఇంటి పై కప్పు కోసం ఇనుప చువ్వలను పైకి లాగే క్రమంలో ఇంటి ముందున్న హై టెన్షన్ విద్యుత్ తీగలు తగిలి కార్మికులు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. ఈ ప్రమాదంలో ఫైన్‌పల్లికి చెందిన శ్రీనివాసులు తీవ్ర గాయాలు కాగా, పోలేపల్లికి చెందిన యాదయ్య, బిజినపల్లి చెందిన చెన్నయ్యలు స్వల్ప గాయాలతో ప్రమాదం నుండి బయటపడ్డారు. గాయపడ్డ వీరిని 108 లో నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందిస్తున్నారు. గాయపడ్డ వీరిలో శ్రీనివాసులు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

పోలీసు శాఖ ఆధ్వర్యంలో 2కె రన్

భూత్పూర్‌లో 2కే రన్‌లో పాల్గొన్న పట్టణవాసులు

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖులు

రన్‌ఫర్ యూనిటీలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

భూత్పూర్,అక్టోబర్ 31,ప్రభాతవార్త : యావత్ భారతావని ఒక్కటే నని చాటి,దాదాపు 450సంస్థానాలను భారత యూనియన్‌లో కలిపి భారతదేశ సమైక్యతను చాటిన భారత మాజీ ఉపప్రధాని స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని దేశవ్యాప్తం గా జాతీయ ఐక్యతా దినంగా జరుపుతున్నారు.ఈ నేపథ్యంలో భూత్పూర్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సీఐ రామకృష్ణ,ఎస్సై చంద్రశే ఖర్ శుక్రవారం సారిక టౌన్ షిప్‌లో ఎంజెపీ బీసీ బాలికల గురు కుల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు, వివిధ పార్టీల నాయకులు, యువతీయువకులతో కలిసి 2కె రన్‌ను సీఐ రామకృష్ణ ప్రారంభిం చారు.ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ మాట్లాడుతూ భారత తొలి ఉపప్రధాని స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యత కో సం పాటుపడ్డారని,దేశంలోని 450పైగా సంస్థానాలను భారత యూనియన్లో కలిసి అంతా ఒక్కటేనని చాటారని,హైదరా బాద్‌లో నిజాం పరిపాలనకు పోలీస్ చర్యతో చరమగీతం పాడి హైదరాబా ద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో కలిపారని అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి రోజున దేశ సమైక్యత,ఐక్యతా దినంగా జరుపుతారన్నారు.దేశ ఐక్యతను చాటేందుకు యువకులు, విద్యార్థిని విద్యార్థులు 2కె రన్ నిర్వహిస్తారని,ఇందులో భాగంగానే భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సారిక టౌన్‌షిప్‌లో 2కె రన్ నిర్వహిస్తున్నామని,తమ పిలుపుమేరకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు,యువతీయువకులు,విద్యార్థిని విద్యార్థులు పెద్దఎత్తున తరలివచ్చా రని పేర్కొన్నారు.భూత్పూర్ పోలీసులు నిర్వహించిన ఈ 2కె రన్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్టీ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆగిరి రవి,మశ్చేందర్,కెండ్యాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

యువత దేశ సమగ్రతను కాపాడాలి

ఆత్మకూర్ అక్టోబర్ 31, ప్రభాతవార్త : ప్రస్తుత సమాజంలో యు వకులు వ్యక్తిగత జీవితంతో పాటుగా దేశ సమగ్రతను కాపాడేందు కు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ అన్నారు. దేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ కేంద్రమైన ఆత్మకుర్ పట్టణంలో ఆత్మకూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2 నిర్వహించారు. అనంతరం గాంధీ చౌరస్తాలో ఆత్మకూరు సిఐ శివకుమార్ ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా మున్సిపల్ మాజీ చైర్మన్ గాయత్రి రవికుమార్ యాదవ్ తదితరులు మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రన్ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖులతో పాటుగా యువకులు పాల్గొనడం అభినందనీయం అన్నారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించిన అనంతరం దేశవ్యాప్తంగా ఉన్నటువంటి సంస్థానాలను దేశంలో కలిపి దేశ ఐక్యతను చాటిన వల్లభాయ్ పటేల్ అసహ్యాస్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పని చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు మొత్తం నియోజకవర్గం అధ్యక్షులు తులసిరాజు యాదవ్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

శాంతినగర్ సిఐ టాటా బాబు

వడ్డేపల్లి, అక్టోబరు 31 ప్రభాతవార్త: శుక్రవారం శాంతినగర్ లోని ఐలమ్మ విగ్రహం నుంచి పోలీస్ స్టేషన్ వరకు రెండు కిలోమీటర్ల రన్ ఫర్ యూనిటీని శాంతినగర్ సిఐ టాటా బాబు జెండా ఊపి ప్రారంభించారు. ఐక్యత దివాస్ స్ఫూర్తిని బలోపేతం చేయడంతో పాటు ఫిట్నెస్ సామాజిక సమర్థాన్ని పెంపొందించేందుకు అందరు కలిసి రావాలని నినాదంతో చేపట్టిన ఈ పరుగులో 500 మంది విద్యార్థులు,యువత ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతినగర్ సిఐ టాటా బాబు మాట్లాడుతూ సంస్థానాలను ఏకం చేసే బలమైన భారతదేశానికి పటేల్ వేసిన పునాదిని గుర్తు చేసుకున్నారు. "పరుగును ప్రారంభించడం ఎంత ముఖ్యమో పూర్తి చేయడం కూడా అంతే ముఖ్యం " ఎప్పుడు వెనక్కి తగ్గవద్దు మనం ఐక్యత కోసం పరిగెత్తితం ఐక్యత కోసం నిలబడతాం అని చెప్పారు పటేల్ నాయకత్వం సంకల్పం భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. జాతీయ సమైక్యతకు పౌరులంత కృషి చేయాలని కోరారు. అందుకే ప్రతి విద్యార్థి ప్రజలు యువకులు సర్దార్ పటేల్ గురించి తెలుసుకోవాలి. ప్రతి విద్యార్థి సర్దార్ పటేల్ జీవిత చరిత్రను తెలుసుకోవాలి. అప్పుడే ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలను అడ్డుకోగలుగుతాము. ఆ మహనీయుని ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ ఎస్సై నాగ శేఖర్ రెడ్డి, విద్యార్థులు, యువకులు ప్రజలు పాల్గొన్నారు.

భారత దేశ తొలి మహిళా ప్రధాని వర్ధంతి

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఉప్పునుంతల, అక్టోబరు 31 ప్రభాతవార్త : భారతదేశ తొలి మహిళా ప్రధాని,భారతరత్న స్వర్గీయ శ్రీమతి ఇందిర గాంధీ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. అచ్చంపేట పట్టణంలో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించా రు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి పిసిసి ఉపాధ్యక్షు డు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ,అచ్చంపేట మున్సిపాలిటీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ శైలజ విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అడపాల గోపాల్ రెడ్డి, అచ్చంపేట పాలు శీతలీకరణ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు నరసయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశన్న యాదవ్, ఐఎన్‌టియుసి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, బీసీ సెల్ టౌన్ అధ్యక్షులు తిరుపతయ్య గౌడ్, ఐఎన్‌టియుసి టౌన్ అధ్యక్షులు గౌస్ పాషా, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బాలకృష్ణ, మౌలానా, ఎండి రెహన్, కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

ఇందిరా గాంధీకి ఘన నివాళి

ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

వడ్డేపల్లి, అక్టోబరు 31 ప్రభాతవార్త: ఉక్కు మహిళగా పేరుగాంచిన మాజీ భారత ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ శాసనసభ్యులు డా. ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశానుసారం జోగులాంబ గద్వాల జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నాగ శిరోమణి అధ్యక్షతన శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో నాయ కులందరూ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలతో సత్కరించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మున్సిపాలి టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నిబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దేవేంద్ర, అలంపూర్ మార్కెట్ యార్డ్ కమిటీ మెంబర్ ఏ.సులోచన, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాలను సందర్శించి దెబ్బతిన్న పంటపొలాల పరిశీలన

9 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ అధికారుల ప్రాథమిక అంచనా

ఉప్పునుంతల, అక్టోబరు 31 ప్రభాతవార్త : మొంథా తుఫాన్ ప్రభా వంతో మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. వరి, పత్తి, మొక్కజొన్నతో పాటు వివిధ వర్షాధార పంటలు నేలమట్టమైపోయాయి. గ్రామాలలో రైతుల పొలాలకు నీరు నిల్వ ఉండడంతో పంటలు పూర్తిగా కుళ్లిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పంట నష్టం స్థాయిని అంచనా వేయడానికి వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత రెండు రోజులుగా ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు గ్రామాలను సందర్శించి దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించారు. వ్యవసాయ అధికారులు ప్రాథమికంగా దాదాపు 9 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ మాట్లాడుతూ, మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో మండలంలోని పలు ప్రాంతాల్లో తీవ్ర స్థాయిలో వర్షాలు కురవడం వల్ల పంటలు నీటమునిగాయి. ప్రస్తుతం మండల విస్తీర్ణ అధికారులు గ్రామాల వారీగా పంట నష్ట వివరాలను సేకరిస్తున్నారు. పూర్తి స్థాయి నివేదికను ఉన్నతాధికారులకు త్వరలో పంపించనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి కొర్ర రమేష్ తెలిపారు.మండలంలోనివెల్టూరు, పెనిమెళ్ళ, ఉప్పునుంతల, కంసానిపల్లి, కొరటికల్, సదగోడు, మామిళ్లపల్లి తదితర గ్రామాల్లో పంటలు అత్యధికంగా దెబ్బతిన్నాయని ఆయన వెల్లడించారు. పంటలు నీటమునిగిపోయి వేరుజల్లులో కుళ్లిపోవడంతో రైతులు మరింత నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన వివరించారు. రైతులకు తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

గత ప్రభుత్వాల హయాంలో నాణ్యతలేని నిర్మాణాలు

డిసిసి ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డి

ఉప్పునుంతల, అక్టోబరు 31 ప్రభాతవార్త : గత ప్రభుత్వ హయాంలో ముందుచూపు లేకుండా జాతీయ రహదారులు నాణ్యత లేకుండా నిర్మాణాలు చేపట్టడంతోనే మండ లంలో ఈ దుస్థితి ఏర్పడిందని నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డి ఆరోపించారు. ఇతరత్రా ప్లాల నుంచి పుణ్యస్థలమైన నంద్యాల జిల్లా శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామి దర్శించుకోవడానికి మార్గము ఒకటే ఉండడం ఇటీవల జరిగిన తుఫాన్ తాకిడికి జాతీయ ప్రధాన రహదారి ధ్వంసం కావడం దారుణమని, గత పాలకుల వైఫల్యంతో నే ఈ పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఉప్పునుంతల నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామం మీదుగా హైదరాబాద్ వెళ్లడానికి తూతూ మంత్రంగా బీటీ రోడ్డు వేశారు కానీ రోడ్డు నాణ్యత లోపించిందని ఆరోపిస్తున్న పట్టించుకోకుండా పనులు పూర్తి చేశారని, దీంతో ఈ మార్గం అప్పుడే పూర్తిగా దెబ్బతిందని, అధికారులు ముందుచూపుతో సదరు గుత్తేదారుతో కల్వర్టుల వద్ద బ్రిడ్జిలు నిర్మాణం చేపడితే ఈ పరిస్థితి ఉండేది కాదని ఆయన అన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే జాతీయ రహదారి 765 ధ్వంసం కావడం గత పాలకుల పుణ్యం తోనే జాతీయ రహదారి ధ్వంసం కావడం జరిగింది. జాతీయ రహదారుల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధుల ప్రమేయం లేకుండా పనులు చేపడితే నాణ్యత ఉంటుందని, దశాబ్ద కాలంలోనే జాతీయ రహదారి ధ్వంసం కావడం ఎంత నాణ్యత లోపించిందో అర్థమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామాలకు హైదరాబాద్ నుంచి రావాలంటే కుదర ప్రాంతాలు తిరిగి రావాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన వాపోయారు. ఇప్పటికైనా జాతీయ రహదారుల శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని జాతీయ రహదారి నాణ్యత లోపించకుండ పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మద్దూరు,అక్టోబరు 31 ప్రభాతవార్త:మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ నరసింహులు శుక్రవారం మద్దూరు సహకార సంఘం దమ్ గాన్ పూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం విక్రహించి ఏ గ్రేడ్ కు రూ.2,389,బీ గ్రేడ్‌కు రూ.2,369 మద్దతు ధర పొందాలని సూచిం చారు. గత ఏడాది మాదిరిగా సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 నగదు బోనసు అందిస్తుందని ప్రభుత్వం కేంద్రాల్లో రైతులకు అసౌకర్యం కలగకుండా తగిన వసతులు కల్పించడంతో పాటు కొనుగో లు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు తరలించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ముద్ది బీములు, తాసిల్దార్ మహేష్ గౌడ్, ఎంపీడీవో శ్రీధర్, ఆర్ఐ అమరేందర్ శెట్టి, రఘుపతి రెడ్డి, వెంకట్రాములు గౌడ్, రమేష్ రెడ్డి, వీరేష్ గౌడ్, బర్ల మల్లికార్జున్, బసప్ప గౌడ్, పీఏసీఎస్ క్లస్టర్ ఇంచార్జి భాస్కర్ గౌడ్, తిరుమలేష్, సెంటర్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

లక్ష్మాపూర్‌లో కోళ్ల షెడ్‌లో చనిపోయిన కోడి పిల్లలు

5 లక్షల వరకు ఆస్తి నష్టం

ఉప్పునుంతల, అక్టోబరు 31 ప్రభాతవార్త : మొంథా తుఫాన్ తాకిడికి మంగళవారం రాత్రి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షా నికి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన సిరసనగండ్ల సురేందర్ రావు కోళ్ల షెడ్డులో పదివేల కోడి పిల్లలు, 80 వేల విలువగల కోళ్ళ దాన వరద తాకిడికి కొట్టుకుపోవడంతో దాదా పు 5లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితుడు శిరసనగండ్ల సురేం దర్రావు తెలిపారు.సంఘటన పట్ల అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఎమ్మె ల్యే తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి పంచనామా చేయాలని స్థానిక రెవెన్యూఅధికారులకు ఆదేశించడంతో శుక్రవారం ఉద యం స్థానిక తహసిల్దార్ సునీత క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దాదాపు 5 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు వారు పంచనా మాలో పేర్కొన్నట్లు తెలిసింది. ఈ సంఘటనపై స్థానిక తహసిల్దార్ ఎలాంటి సమాచారం అందివ్వలేదు. బాధితుడు మాత్రం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తహసీల్దార్ క్షేత్రస్థాయిలో పరిశీలించి పంచనామా చేసినట్లు వివరించారు. తహసిల్దార్ పంచనామా నిర్వహించిన సమయంలో ఉప్పునుంతల మాజీ వైస్ ఎంపీపీ కాల్వ గోవర్ధన్ రెడ్డి, వెల్టూరు జిపిఓ రమేష్, బాధితుడు సురేందర్ రావులు ఉన్నట్లు పేర్కొన్నారు.

కొనసాగుతున్న పునరుద్ధరణ పనులు

విరిగిన విద్యుత్ స్తంభం

పొంచి ఉన్న ప్రమాదం.. పట్టించుకోని అధికారులు

ఒకవైపుకు ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలు

నర్వ, అక్టోబరు31 ప్రభాతవార్త : మండల పరిధిలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ప్రమాదకరంగా పడిఉన్న స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. నర్వ మండల కేంద్ర నుండీ రాయికోడ్ గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారిలోని భూ చెరువు దగ్గర రోడ్డుకు ఆనుకొని ఉన్న 11కేవి విద్యుత్ స్తంభం విరిగి రోడ్డు వైపు వంగి పోయింది. ఆ పక్కనే రైతుల పొలాలు ఉన్నాయి.ఆ స్తంభం కాస్తా పూర్తిగా విరిగి రోడ్డుపై పడితే పెద్ద ప్రమాదం జరిగేఅవకాశం ఉంది. నర్వ,రాయికోడ్ మెయిన్‌రోడ్డు కావడంతో ప్రతి నిత్యం వందల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి.విరిగిన స్తంభానికి 11కేవీలైన్ ఉంది.వెంటనే సరిచేయకపోతే ప్రమాదం జరిగే అవకాశముందని స్థానికులు చెబుతున్నారు.దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రోడ్డు పక్కనవెళ్లే ప్రయాణికులు, గ్రామస్థులు భయపడుతున్నారు.ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి పెద్ద ప్రమాదాలు జరగక ముందే విద్యుత్ స్తంభాలు, తీగలను సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

స్తంభాన్ని సరిచేస్తాము : ఏఈ రాజేందర్‌గౌడ్

విద్యుత్ స్తంభాల విషయం గురించి నర్వ విద్యుత్ ఏఈని వార్త వివరణ కోరగా..విరిగిన స్తంభాలను, తీగలను త్వరలో సరిచేసి సమస్యను పరిష్కరిస్తామని ఏఈ రాజేందర్‌గౌడ్ తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఆటో ఢీకొన్ని ఒకరికి గాయాలు

బిజినేపల్లి, అక్టోబరు 31 ప్రభాతవార్త: వట్టెం గ్రామ సమీపంలో ఆర్టీసీ బస్సు ఆటో ఢీకొన్న సంఘటనలో శుక్రవారం ఒకరికి గాయాలయ్యాయి.హైదరాబాద్ నుండి బిజినేపల్లి వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును పెద్దాపూర్ గ్రామానికి చెందిన మహేష్ ఎదురుగా సొంత ఆటోతో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో మహేష్ తీవ్ర గాయాల పాలు కాగా 108అంబులెన్స్‌లో నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బిజినేపల్లి వైపు నుంచి మహేష్ అతి వేగంగా వచ్చే క్రమంలో ఆర్టీసీ డ్రైవర్ తప్పించే ప్రయత్నం చేసిన ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

హాస్పిటల్ రోడ్డుకు రూ.44 లక్షలు నిధులు మంజూరు

అలంపూర్ అక్టోబర్ 31, ప్రభాతవార్త: అలంపూర్‌లోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ రోడ్డు గత కొన్ని సంవత్సరాలుగా అధ్వానంగా ఉండడంతో వివిధ కాలనీల నుండి ఆ రోడ్డుమీదుగా గర్భిణీ స్త్రీలు, వృద్ధులు,మహిళలు,వెళ్లాలంటే భయంకరమైన నరకం ఉండడంతో రోడ్డు గుంతలమయంగా తయారు అవడంతో ద్విచక్ర వాహనాలపై వెళ్లే వాహనదారులు చాలామంది కింద పడిపోయి గాయాలపాలు కావడం జరిగింది. గత పాలకులు ఎవరు రోడ్డును గుర్తించి అట్టి రోడ్డుకు నిధులు మంజూరు చేసి బాగు చేయాల్సిన బాధ్యత ఎవరికి లేకపోవడంతో ప్రజలు ఈ సమస్యను స్థానిక టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ ఇస్మాయిల్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన అతను వెంటనే మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ వెంటనే ప్రభుత్వం నుండిరూ.44 లక్షలు రూపాయలను విడుదల చేయించారు. అట్టి సిసి రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించిన టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ ఇస్మాయిల్ కు మరియు మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ కు అలంపూర్ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే ఇట్టి రోడ్డుకు సిసి రోడ్డు వేయించడం జరుగుతుందని ఇస్మాయిల్,కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

2కే రన్ ప్రారంభించి ప్రసంగించిన ఎస్ఐ యుగంధర్‌రెడ్డి

2కె రన్ ప్రారంభించిన ఎస్ఐ యుగంధర్‌రెడ్డి

పెబ్బేరు అక్టోబరు31 ప్రభాతవార్త: పెబ్బేర్ పట్టణంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం చివరి రోజు సందర్భంగా ఎస్సై యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో పిజెపి క్యాంప్ నుంచి సుభాష్ చౌరస్తా వరకు 2కే రన్ ప్రారంభించి పాల్గొనడం జరిగింది. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయ మని వారి స్ఫూర్తితో ప్రతి పోలీసు సమాజ సేవలో నిబద్ధతో ముందుకు సాగి 2కె రన్‌ద్వారా ప్రజల్లో సామాజిక బాధ్యత దేశభక్తి స్ఫూర్తి పెంపొందించాలని తెలియజేశారు. అమరుల త్యాగాలను పూర్తిగా తీసుకొని ప్రజలతో మరింత మమేకమవుతూ వారి మన్ననలను పొందేలా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలీసు అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయసాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతతో మెలగాలని దురాక్రమణలను అడ్డుకొని దేశంకోసం తమ ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను ఎప్పటికీ మరువకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యుగంధర్‌రెడ్డి, ఎస్ఐ దివ్యరెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వివిధ శుభకార్యాలలో పాల్గొన్న మాజీ డీసీసీ అధ్యక్షుడు

నారాయణ పేట,అక్టోబరు31 ప్రభాతవార్త : నారాయణపేట నియోజకవర్గంలోని పలు గ్రామాలలో జరిగిన వివిధ శుభకార్యాలు సామాజిక కార్యక్రమాలలో మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక ప్రజల ఆహ్వానం మేరకు వివాహాలు గృహప్రవేశాలు పాటు దేవాలయ ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆనందమే తనకు నిజమైన సంతృప్తి అని ఎల్లప్పుడూ ప్రజలతో కలిసిమెలసి ఉండటం ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరి కుటుంబంలో సుఖశాంతులు నెలకొని సమాజంలో ఐక్యత బలపడాలని ఆకాంక్షించారు. అలాగే ప్రాంత అభివృద్ధికి తాను ఎప్పటికప్పుడు కృషి చేస్తూనే ఉంటానని ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో మార్కెట్ చైర్మన్ గా శివారెడ్డి, మాజీ చైర్మన్ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు ఉన్నారు.

పురాతన భవనాల తొలగింపుపై కలెక్టర్‌కు వినతి

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

ఊట్కూర్, అక్టోబరు31 ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఎం. భరత్ కుమార్ మండల కేంద్రంలో ఉన్న పురాతన ప్రభుత్వ భవనాల తొలగింపుపై వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలోని పాత ప్రభుత్వ భవనాలు ఉపయోగం లేకుండా నిలిచి ప్రజలకు ప్రమాదకరంగా మారాయని ఆయన పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనార్థం ఆ భవనాలను తొలగించి వాటి స్థానంలో సేవా కేంద్రాలు, కొత్త కార్యాలయాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రంలో ప్రభుత్వ ఆసుపత్రి పాత భవనం, గురుకులం కోసం నిర్మించిన అదనపు గదులు, పోలీస్ క్వార్టర్స్, ఆర్టీసీ బస్టాండ్, ప్రసూతి భవనం (ఆసుపత్రి వెనుక భాగం) వంటి నిర్మాణాలు ప్రస్తుతం వినియోగంలో లేవని వివరించారు. వాటి తొలగింపు అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నారాయణ పేట, అక్టోబరు 31 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లాలో ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. 1920లో స్థాపించబడిన ఈ సంఘం కార్మిక హక్కుల సాధనలో అగ్రగామిగా నిలిచిందని జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ తెలిపారు. 8 గంటల పనిదినం వారానికి ఒకరోజు సెలవు వంటి హక్కులు ఏఐటియుసి పోరాటాల ఫలితమని చెప్పారు. ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ఎదుర్కొనేందుకు ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంతోష్, లక్ష్మి, సాలమ్మ, సువర్ణ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో నివేదిస్తాం

- గ్రామంలో యుద్ధ ప్రాతిపదికన విద్యుత్తును పునరుద్ధరించాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం

మార్లపాడు గ్రామాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్31 ప్రభాతవార్త: పంట నష్టాలపై నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపి, బాధితులకు సహాయం అందిస్తామని నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయంలు హామీ ఇచ్చారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు ఆహారం,నీరు, వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.శుక్రవారం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.అమరేందర్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవసహాయం, విద్యుత్, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కలిసి గ్రామాన్ని సందర్శించి నష్టనివారణ చర్యలను పరిశీలించారు. మొంథా తుఫానుకారణంగా తీవ్ర వర్షాలు కురవడంతో నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని నక్కలగండి రిజర్వాయర్ పరిధిలోని మార్లపాడు తండా పూర్తిగా జలమయమైంది. సుమారు 350 కుటుంబాలు, 638 మంది జనాభా ఉన్న ఈ గ్రామం వరద జలాల చుట్టుముట్టడంతో ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈనెల 28న రాత్రి నుంచి 29వ తేదీ మధ్యాహ్నం వరకు కురిసిన అతి భారీ వర్షానికి జల దిగ్బంధంలో గ్రామం చిక్కుకొని గ్రామస్తులను సిద్దాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి అధికారులు తరలించి భోజన వసతి వైద్య సదుపాయాన్ని కల్పించారు.నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని నక్కలగండి రిజర్వాయర్ పరిధిలోని మార్లపాడు పర్యటనలో అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి, పంట నష్టం, గృహ నష్టం, ప్రజల అవసరాలపై వివరాలు సేకరించారు. ముంపు నీరుతగ్గిన అనంతరం పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని డ్రైనేజీలలో పూడికతీత, చెత్త తొలగింపు, బ్లీచింగ్ చల్లడం, దోమల మందు పిచికారి వంటి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం విద్యుత్‌శాఖ అధికారులుతక్షణమే పనులు ప్రారంభించారు. వచ్చే రెండు మూడు రోజులు కూడా భోజన వసతి కొనసాగించనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు భయపడవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా తోడుగా ఉంటుందని అధికారులు భరోసా ఇచ్చారు. ప్రజలు తమ సమస్యలను వివరించగా, వాటిని తక్షణం పరిష్కరించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, విద్యుత్, రెవిన్యూ, పంచాయితీరాజ్ శాఖల అధికారులు తహసిల్దార్ సైదులు, ఎంపీడీవో, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బాల్య వివాహాలు జరగకుండా చూడాలి

విజన్ సంస్థ కమ్యూనిటీ మొబిలైజర్ చుక్క రమేష్

మాట్లాడుతున్న విజన్ సంస్థ కమ్యూనిటీ మొబిలైజర్ చుక్క రమేష్

నర్వ,అక్టోబరు 31 ప్రభాతవార్త: గ్రామాల్లో బాల్యవివాహాలు జరగకుండా చూడాలని విజన్ సంస్థ కమ్యూనిటీ మొబిలైజర్ చుక్క రమేష్ సూచించారు. శుక్రవారం నర్వ మండల పరిధిలోని రాజుపల్లి గ్రామంలో విజన్‌సంస్థ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ నూతన కమిటీనిఏర్పాటు చేశారు.అనంతరం గ్రామస్తులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి మండల పంచాయతీ అధికారి రాఘవేంద్ర హాజరై మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకోవాలని, కమిటీ కీలకంగా పనిచేయాలని తెలిపారు.అనంతరం విజన్ సంస్థ కమ్యూనిటీ మొబిలైజర్ చుక్క రమేశ్ మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి బాల్య వివాహాలు జరగొద్దని, వాటికి గల శిక్షలు చట్టాలు గూర్చి వివరించారు. ప్రతి ఒక్కరూ కమిటీ సమిష్టి సహకారంతో బాల్య వివాహాలు రూపుమాపడంతో పాటు బాల కార్మిక రహిత గ్రామంగా నిలపాలని కోరారు. సంస్థ జిల్లాలో చేపట్టే వివిధ కార్యక్రమాలు, సేవల గురించి వివరించారు. విజన్ ఆర్గనైజేషన్ సమక్షంలో రాజుపల్లి గ్రామ కమిటి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, పంచాయతీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయురాలు, ఆశ వర్కర్, గ్రామ స్థాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఊట్కూరులో బాలల సంరక్షణ కమిటీ (వీసీపీసీ) ఎన్నికలు

బాల పరిరక్షణ కమిటీని ఎన్నుకుంటున్న దృశ్యం

ఊట్కూర్, అక్టోబరు31 ప్రభాతవార్త: ఊట్కూర్ మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాలల సంరక్షణ కమిటీ (వీసీపీసీ) ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజన్ ఎన్‌జీఓ జిల్లా కోఆర్డినేటర్ చాపలి రవికుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండని అమ్మాయిలకు,21 సంవత్సరాలు నిండని అబ్బాయిలకు వివాహాలు చేయరాదు" అని పేర్కొన్నారు. బాల్య వివాహాలు లేని ఊట్కూరును నిర్మించడంలో అందరూ సహక రించాలని ఆయన కోరారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ, బాలల హక్కుల సంరక్షణకు గ్రామస్థులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా బాల్య వివాహం జరిగిన విషయం తమ దృష్టికి వస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.జీపీయస్ పాఠశాల ప్రధానోపాధ్యా యులు గోవర్ధన్ మాట్లాడుతూ,బాల్యవివాహాల నిర్మూలనలో సమాజ మంతా చురుకుగా పాల్గొనాలని కోరారు. బాలల సంరక్షణ కమిటీ చైర్మన్‌గా పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, కన్వీనర్‌గా అంగన్‌వాడీ టీచర్ జయను ఎన్నుకున్నారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఆశాకార్యకర్తలు, పోలీసుసిబ్బంది తదితరులు సభ్యులుగా ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో విజన్‌సంస్థ సిబ్బంది శైలజ, గోవర్ధన్, కిరణ్‌తో పాటు పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రన్ ఫర్ యూనిటీ

రన్ ఫర్ యూనిటీలో పాల్గొన్న అధికారులు

నవాబుపేట, అక్టోబరు31 ప్రభాతవార్త : సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదిన సందర్భంగా రన్ ఫర్ యూనిటి కార్యక్రమంలో భాగంగా నవాబుపేట మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 2 కిలోమీటర్ల పరుగు కార్యక్రమాన్ని నవాబుపేట పోలీస్ అధికారి ఎస్సై విక్రమ్, మండల అధికారులు తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో జయరామ్ నాయక్ ఎంఈఓ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ 2కె రన్ పరుగులో యువత మరియు విద్యార్థులు ప్రజాసంఘాలనాయకులు ప్రజాప్రతినిధులు దాదాపు100 మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 2కె రన్ కార్యక్రమాన్ని ఎస్సై విక్రంజెండా ఊపి ప్రారంభించడం జరిగింది. పరుగు స్థానిక అంబేద్కర్ చౌరస్తా బస్‌స్టాప్ నుండి ప్రారంభమై మహబూబ్‌నగర్ రోడ్డు ప్రభుత్వ కళాశాల రెండు కిలోమీటర్ల వరకు కొనసాగించారు.ఈ సందర్భంగా ఎస్సై విక్రం మాట్లాడుతూ ప్రజలుసమాజంలో శాంతి భద్రతలను పరిరకించ డానికి ప్రజల ధన,మాన, ప్రాణరక్షణకు పోలీసు యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటుగ్రామ యువకులు, పోలీస్ సిబ్బంది యువత, ముఖ్యంగా విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అధికారులు అభినందనలు తెలియజేశారు.

జాతీయ ఐక్యత దినోత్సవం

అలంపూర్ అక్టోబర్ 31 ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, ఐపీ ఎస్ ఆదేశాల మేరకు అక్టోబర్ 31 ఎస్.టీ.జాతీయ ఐక్యత దినోత్సవంను పురస్కరించుకొని సర్దార్ వల్లభయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా అలంపూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం మహాత్మా గాంధీ చౌరస్తా నుండి న్యూ ప్లాట్స్ చేనేత కాలనీ వరకునిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎస్ఐ వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించగా, స్థానిక యువకులు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యువకులు ప్రత్యేకంగా టీ షర్టు వేసుకొని రన్ ఫర్ యూనిట్ లోపాల్గొని విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

రన్ ఫర్ యూనిటీలో పాల్గొన్న యువకులు, పోలీసు సిబ్బంది

శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

అయిజ అక్టోబర్ 31, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఏ క్లాస్ పురం గ్రామంలో శుక్రవారం గ్రామ యూత్ మరియు పెద్దల సమక్షంలో శ్రీశ్రీ శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ నిర్వహించారు. అంతకుముందు విగ్రహం ఏర్పాటు చేసే స్థలంలో చత్రపతి శివాజీ చిత్రపటాన్ని కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామస్తులంతా ఏకమై విగ్రహ ప్రతిష్టాపన పూనుకోవడం అభినందనీయమని గ్రామ చత్రపతి యువసేన సభ్యులుసంతోషం వ్యక్తం చేశారు. రాబోయే సంవత్సరం శివాజీ జయంతి వరకల్లా విగ్రహ ప్రతిష్టాపన పనులు పూర్తి చేసి విగ్రహ ఆవిష్కరణ చేస్తామని చత్రపతి శివాజీ యువసేన సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

మద్దూరు, అక్టోబరు 31 ప్రభాతవార్త : సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని మద్దూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సమైక్యతా దినోత్సవంను లయన్స్ క్లబ్, నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగినఈ కార్యక్రమంలో విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో జాతీయతా భావం,సమైక్యతా స్ఫూర్తి పెంపొందించడమే ఈ పోటీల ఉద్దేశమని ఆయన తెలిపారు. పోటీలలో ఉత్తమ ప్రతిభకనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు జానార్దన్, బాలరాజ్,ఈశ్వయ్య,నసీర్, అఖిలేంద్ర, నవీన్, అంజనేయులు, మణెమ్మ,సత్యమ్మ, సవిత, గ్రీష్మా, రేఖా పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల విశ్రాంతి భవనానికి సిమెంట్ వితరణ

కల్వకుర్తి, అక్టోబర్31 ప్రభాతవార్త: కల్వకుర్తి మున్సిపాలిటిలోని కైలాసం గుట్ట పైన అయ్యప్ప స్వాములు (విశ్రాంతి భవన నివాస స్థలం) నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్‌ను సహకారం కోరగా వెంటనే స్పందించి భవన నిర్మాణానికి సరిపడా సిమెంట్ అందజేస్తానని తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం స్వాములకు 100 బ్యాగుల సిమెంటును అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారమోని గణేష్, కరాటే రవి సాగర్, ఎస్ఆర్ రవి, రాము గౌడ్,శివ,మహేష్, వీరేశ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను చెల్లించాలి

డీఈఓకు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

నారాయణపేట, అక్టోబరు31 ప్రభాతవార్త: నారాయణ పేట జిల్లాలో తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం డిమాండ్ చేసింది. ఈ నెల 31న రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో డీఈఓ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వెంకటేష్ తెలిపారు. జరిగిన సమావేశానికి ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ సంతోష్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన రూ.10,000 చెల్లింపు హామీని ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు.కార్మికుల పెండింగ్‌బిల్లులు కోడిగుడ్ల బిల్లులు వంట సామాగ్రి యూనిఫామ్‌లు తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఈఓ గోవిందరాజుకు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 31న మధ్యాహ్న భోజనం బంద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కె.లక్ష్మి,రేఖమ్మ, నీలమ్మ,సాలమ్మ, టి.కే. నాయక్, సరోజ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగి జీవితంలో రిటైర్మెంట్ సహజం

◆ నారాయణ పేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

రిటైర్ అయిన కానిస్టేబుల్‌ను సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ

నారాయణ పేట, అక్టోబరు31 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించిన జి. బ్రహ్మానంద రెడ్డి 36 ఏళ్ల సేవ పూర్తి చేసుకుని పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.వినీత్ ఆయనను ఆర్మ్‌రిజర్వ్ పోలీస్ అధికారులతో కలిసిఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రిటైర్మెంట్ ప్రతి ఉద్యోగి జీవితంలో సహజమైన దశ అని విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసిన సేవలు ఎప్పటికీ మరిచిపోలేనివని అన్నారు. ఇకనుంచి కుటుంబ సభ్యులతో ఆనందంగా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదించారు. రిటైర్డ్ పోలీస్ సిబ్బంది ఎప్పుడైనా పోలీస్‌కుటుంబానికి అవసరమైనప్పుడు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.డి రియాజ్ హుల్ హక్, ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్ఐలు శివశంకర్, మద్దయ్య, శ్వేత,శిరీష, రిటైర్డ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు రాజామణి, మధుసూదన్ రెడ్డి, మహేష్ కుమార్‌రెడ్డి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో మెరిసిన ఆణిముత్యం రాష్ట్రస్థాయికి ఎంపిక

విద్యార్థి సఫియాను అభినందిస్తున్న కమాండెంట్ జయరాజు

ఇటిక్యాల అక్టోబర్ 31, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా ఇంటర్నేషనల్ పాఠశాలకు చెందిన విద్యార్థి పి.సఫియా వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతికి ఎంపికైంది.10వ బెటాలియన్ పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థులలో మాదకద్రవ్యాల నివారణ అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలో ఎర్రవల్లి సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ 10వ తరగతి విద్యార్థిని పి.సఫియా జిల్లాస్థాయిలో మొదటి బహుమతికి ఎంపిక కావడం జరిగింది. జోగులాంబ గద్వాల జిల్లాలోని అనేక పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొనగా యువతలో మాదకద్రవ్యలపై దుర్వినియోగాన్ని అరికట్టడానికి దాని అంతర్గష్టి వాదనలు, స్పష్టమైన ప్రదర్శన మరియు ఆచరణీయ సూచనల కోసం విద్యార్థి సఫియా రాసిన వ్యాసం తో అవార్డు ప్రదానోత్సవంలో 10వ బ

శ్రీశైలం ఒక గేటు ఎత్తివేత

- 884 అడుగులకు చేరిన నీటిమట్టం

శ్రీశైలం నుంచి విడుదలవుతున్న వరద

మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్31 ప్రభాతవార్త: ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా బేసిన్‌లో మళ్ళీ వరద ప్రారంభమైంది. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలు నిండుకుండల్లా మారడంతో గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో జూరాల జలాశయానికి 39 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదయింది. ఈ క్రమంలో పవర్ జనరేషన్ ద్వారా 45,456 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలానికి జూరాల పవర్ హౌజ్ ద్వారా 46,211,సంకేసుల ద్వారా 22,230 క్యూసెక్కులు వచ్చి చేరుతున్నాయి. శ్రీశైలం జలాశయానికి సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం మేరకు 885 అడుగులకు గాను ప్రస్తుతం 884.60 అడుగులకు చేరుకోగా జలాశయం సామర్థ్యం 215.8070 టిఎంసిలకు గాను ప్రస్తుతం 213.4011 టీఎంసీలుగా నమోదయింది. ప్రాజెక్టుకు 72,760 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా ఒక గేటు 10అడుగుల మేర ఎత్తి 27937 క్యూసెక్కులను దిగువన సాగరకు విడుదల చేస్తున్నారు.

జనరల్ స్థానాల్లోనూ బీసీలను నిలబెడుతాం

■ బీసీల సత్తాచాటుతాం ■ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

ఆటో నడుపుతున్న మల్లన్న

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 31,ప్రభాతవార్త: బీసీలందరూ రాజ్యాధికారం దిశగా తమ హక్కులను పోరాడి సాధించుకోవాలని, కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రకటించినట్లుగా 42 రిజర్వేషన్ల తర్వాతనే స్థానిక స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని లేని పక్షంలో బీసీలందరూ ఐక్యమత్యంతో మన ఓటు మనకే వేసుకుందాం అని నిదానంతో ముందుకెళ్లి రేపు జనరల్ స్థానాలలో కూడా బీసీలు నిలబెట్టి బీసీల సత్తా చాటుతామని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పేర్కొన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్‌లోని పాలమూరు విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. అనంతరం బీసీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీల 42 శాతం రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధి లేకుండా ముందుకు వెళ్లి స్థానిక సంస్థల ఎన్నికలుబీసీ రిజర్వేషన్ల జీవో పై హైకోర్టు స్టే విధించే వరకు తీసుకువచ్చిందని అన్నారు. తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో పెడితే తప్ప చట్టబద్ధత ఉండదని మొదటి నుంచి చెప్తూ ఉన్నామని కాని ఆ విషయంలో అన్ని పార్టీలు బీసీలను మోసం చేసేందుకే ప్రయత్నం చేశాయని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. పాలమూరు యూనివర్సిటీలోని విద్యార్థులతో మాట్లాడుతూరాష్ట్రంలో అన్ని ప్రధాన పార్టీల అధినాయకత్వం మొత్తం అగ్రవర్ణ చేతిలోఉంది కాబట్టి బీసీల 42శాతం రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ ,బిజెపి, బిఆర్ఎస్ బీసీలను ఓటు బ్యాంకు గానే వాడుకునేందుకే చూస్తున్నారు తప్ప చట్టసభల్లో బీసీ లకు తగు ప్రాతినిధ్యం కల్పించి ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికపరంగా ముందుకు తీసుకు వెళ్దామనే కనీస అవగాహన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. టిఆర్పి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో చేరికలు జరిగాయి. అనంతరం ఆటో నడిపి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్నటీం, తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నేతలు, బీసీ సమాజ్ నాయకులు, బీసీ సంఘాలు, బీసీ ఐక్యవేదిక, విద్యార్థి సంఘ నేతలు పాల్గొన్నారు.

15న జడ్చర్లలో సదర్ ఉత్సవాలు

- ఉత్సవ అధ్యక్షుడు బండ గిరి యాదవ్

జడ్చర్ల నూతన సదర్ ఉత్సవ కార్యవర్గం

జడ్చర్ల, అక్టోబర్ 31,ప్రభాతవార్త: జడ్చర్ల పట్టణ కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే నిర్వహించే సదరు ఉత్సవాలను ఈనెల నవంబర్ 15న నిర్వహిస్తున్నట్లు యాదవసంఘం నాయకులు తెలిపారు. నవంబర్ 15న జడ్చర్లలో నిర్వహించే సదరు ఉత్సవాలు నూతనకార్యవర్గం ఎన్నిక అధ్యక్షుడిగా బండి గిరియాదవ్, ప్రధాన కార్యదర్శిగా వంగూరి శ్రీనివాస్ యాదవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గిరియాదవ్ మాట్లాడుతూ 15న సాయంత్రం నేతాజీ చౌరస్తాలో ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో పట్టణ ప్రముఖులు, యువకులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సదరు ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా యాదవ సంఘం పెద్దలు గౌరవాధ్యక్షుడు మేకల శ్రీశైలం యాదవ్, విశ్వేశ్వర్ యాదవ్,రవికుమార్ యాదవ్, సమక్షంలో జడ్చర్ల నూతన సదర్ ఉత్సవాల కమిటీ లో కార్యవర్గంఅధ్యక్షుడిగా బండిగిరి యాదవ్,ప్రధాన కార్యదర్శిగా వి,శ్రీనివాస్‌యాదవ్, ఉపాధ్యక్షులు మచ్చల శ్రీనివాస్ యాదవ్, చెట్టమోని రమేష్ యాదవ్, కోశాధికారి ప్రభాకర్ యాదవ్, సహాయ కార్యదర్శులు నిరంజన్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, సభ్యులుగా చెన్నకేశవులు అల్లే నరసింహ, పెద్దపల్లి శ్రీనివాస్ యాదవ్, హరి యాదవ్, హరి యాదవ్ , సంపత్ యాదవ్ పాల్గొన్నారు.

మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

అధ్యక్షుడిని సన్మానిస్తున్న దోరెపల్లి లక్ష్మీరవీందర్

మహబూబ్‌నగర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త: మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడిని జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ముదిరాజ్ సన్మానించారు. శుక్రవారం మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కళాభవనంలో, మహబూబ్ నగర్‌జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు(పర్సన్ ఇంచార్జీ)గా ప్రమాణ స్వీకారం చేసిన మహబూబ్‌నగర్ పట్టణ స్థానికులు గోనెల శ్రీనివాసులు ముదిరాజ్‌ను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా ముదిరాజ్ సంఘంఅధ్యక్షుడు పడాల రజినీకాంత్, వికారాబాద్ జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు స్వరూ పరాణి, గుండు శ్రీశైలంముదిరాజ్, భరత్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

కౌకుంట్ల మండల సగర సంగం ప్రధాన కార్యదర్శిగా డి.రాజు

దేవరకద్ర, అక్టోబరు 31 ప్రభాతవార్త: జిల్లా సగర సంఘం అధ్యక్షులు ప్రనిల్ చందర్ ఆదేశాల మేరకు సగర సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యం సాగర్, సగర సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్పి శ్రీనివాస్ సాగర్ ఆధ్వర్యంలో కౌకుంట్ల మండల కేంద్రంలోని జయన్న నివాస ఆవరణలో నిర్వహించిన సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సగర సంగం కౌకుంట్ల మండల అధ్యక్షులుగా ఆర్పి శ్రీనివాసులు, కౌకుంట్ల మండల ప్రధాన కార్యదర్శిగా రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తూ సగర జాతి ఐక్యత కోసం, సగరుల అభివృద్ధి కోసం, గ్రామాలలో సగర సంగం బలోపేతం చేస్తామని ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నుకోబడిన సగర సంగం మండల కమిటీకి శాలువాలతో, పూలమాలలతో సన్మానం చేశారు. అనంతరం సగర సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యం సాగర్ మాట్లాడుతూ మండలంలో ఏ సగర బంధువునికి ఏ ఆపాద వచ్చిన మండల కమిటీ వాళ్లు ముందు ఉండాలని, సగర ఐక్యత కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేరూర్ సగర సంగం అధ్యక్షుడు రామచంద్రయ్య, కౌకుంట్ల జయన్న, కౌకుంట్ల, పేరుర్ గ్రామాలకు సంబంధించిన సగర సంగం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ చెక్కు అందజేత

చెక్కు అందజేస్తున్న జడ్చర్ల ఎమ్మెల్యే మాతృమూర్తి శశికళ

జడ్చర్ల, అక్టోబర్ 31, ప్రభాతవార్త: జడ్చర్ల మున్సిపాలిటీలోని బాదేపల్లికి చెందిన ఎస్. చంద్ చిన్న యాదగిరి చికిత్సకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.2,50,000 ఎల్‌వోసీ చెక్కును ఎమ్మెల్యే మాతృమూర్తి జనంపల్లి శశికళ రెడ్డి బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

శంకరాచారి సేవలు అభినందనీయం

- పశంసించిన కలెక్టర్ విజయేంద్ర బోయి
- ఒకే రోజు ముగ్గురు జిల్లా అధికారుల ఉద్యోగ విరమణ
- డీసీవోతోపాటు గృహనిర్మాణ శాఖ పీడీ వైద్యం భాస్కర్, అదనపు పీడీ శారద పదవీ విరమణ
- సన్మానించిన కలెక్టర్ జిల్లా యంత్రాంగం

శంకరాచారిని సన్మానిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్31,ప్రభాతవార్త: పదవీ విరమణ పొందుతున్న జిల్లా సహకార అధికారి,ఇంచార్జి జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి శంకరాచారి,గృహనిర్మాణ శాఖ పి.డి.వైద్యం భాస్కర్,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు పి.డి.శారదలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా యంత్రాంగం తరపున సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లు మెమెంటో ,శాలువా లతో ఘనంగా వారిని సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయేందిర బోయి కార్యక్రమంలో మాట్లాడుతూ ముగ్గురు అధికారులు జిల్లాలోతమ పదవీ కాలంలో తమ శాఖలకు సంబంధించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలు లో అత్యుత్తమ పనితీరు కనబర్చారని కలెక్టర్ వారి సేవలను ప్రశంసించారు. వారి పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ప్రశాంత ఆరోగ్యమైన జీవితం గడుపుతూ వారి అనుభవం ఆయా శాఖలకు మార్గదర్శిగా ఉండేలాచురుగ్గా ఉండాలని కోరారు. వారిని పలువురు అధికారులు,ఆయా శాఖల సిబ్బంది వారిని సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్యప్రణాళిక అధికారి రవీందర్, డిఆర్‌డిఓ నర్సింహులు,సమాచార,పౌరసంబంధాలశాఖ ఏ.డి.శ్రీనివాస్, జిల్లా సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ ,కలెక్టరేట్ ఏ.వో సువర్ణ రాజ్ తదితరులు పాల్గొని సన్మానించారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో

దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

టూకె రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి, అక్టోబరు 31 ప్రభాతవార్త: మాజీ ఉప ప్రధాని, భారత దేశ హోం శాఖ మంత్రి స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి, అమర వీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం ఉదయం వనపర్తి పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానం నుండి ఆర్డీఓ కార్యాలయం చౌరస్తా ద్వారా పాలిటెక్నిక్ మైదానం వరకు సాగిన సమైక్యత దినోత్సవం 2కిలోమీటర్ల పరుగును జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, జిల్లా అటవీ శాఖ అధికారి కె. అరవింద్ ప్రసాద్ రెడ్డి జెండా ఊపిరన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశంలో 562 సంస్థానాలను విలీనం చేసి అఖండ భారత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని కొనసాగిస్తూ దేశ అభివృద్ధిలో యువత భాగస్వాములుకావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన నాటికి అనేక సంస్థానాలలో రాజులు స్వయం పాలన కొనసాగిస్తున్నారని, అందులో హైదరాబాద్ సంస్థానం సైతం ఒకటని గుర్తు చేశారు. భారతదేశం 4ట్రిలియన్ డాలర్ల జి.డి.పి సాధించి అభివృద్ధి పథంలో కొనసాగుతుందని, 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం 2 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధించేందుకు కృషి చేస్తుందన్నారు. యువత భిన్నత్వంలో ఏకత్వం సాధించి దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. యువత ఎక్కడ ఉన్నా ఏదేశంలో ఉన్న దేశానికిమంచి పేరుతీసుకురావాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ యువత కుల మతాలకు అతీతంగా ఐక్యంగా ఉండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలనీ పిలుపునిచ్చారు. భారత దేశానికి హోం శాఖ మంత్రిగా పనిచేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 562 సంస్థానాలను భారత దేశంలో విలీనం చేసి ఐక్యత సాధించారని గుర్తు చేశారు. ప్రజలు ఎవరికి వారు ప్రత్యేకం కాదని, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగాఐక్యతతో ఉండి విజయంసాధించాలని, ఐక్యత లేకుండా విజయాన్ని సాధించలేమని చెప్పారు. ఆస్ట్రేలియాతో భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన చిరస్మరణీయమైన విజ యాన్ని ఉదహరించారు. ఐక్యత వల్లమాత్రమే విజయంసాధ్య మవుతుందని తెలియజేశారు. ప్రజలు సామాజిక బాధ్యతలు గుర్తెర గాలని, పారిశుధ్యం,పచ్చదనంలో తమవంతు బాధ్యత వహించాలని సూచించారు. 2కెరన్ విజయవంతంగా పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్,ఎస్పీఅభినందనలు తెలిపారు. అడిషనల్ఎస్పీ ఎఆర్.వీరారెడ్డి,అదనపు కలెక్టర్‌లోకల్ బాడీస్‌యాదయ్య,డిఎఫ్ఒ కె.అరవింద్ ప్రసాద్‌రెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర రావు,వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ పి.శ్రీనివాస్‌గౌడ్, యువజన క్రీడలఅధికారి సుధీర్‌రెడ్డి, జిల్లాఅధికారులు, పోలీస్‌అధికారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, క్రీడాకారులు, విద్యార్థులు, యువత రన్‌లో పాల్గొన్నారు.

టూకే రన్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ , జిల్లా అటవీ శాఖ అధికారి

ఆసుపత్రులు నిబంధనలను తప్పకుండా పాటించాలి : కలెక్టర్

వనపర్తి, అక్టోబరు 31 ప్రభాతవార్త: ప్రైవేట్ ఆసుపత్రులు, పరీక్ష కేంద్రాలు, స్కానింగ్ సెంటర్లు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010కు లోబడి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఐడిఒసి కాన్ఫరెన్స్ హాల్లో ప్రయివేట్ హాస్పిటల్ రిజిస్ట్రేషన్ జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. 2 ఆసుపత్రులు, 4 క్లినిక్‌లు, 2 డయాగ్నోస్టిక్ సెంటర్‌లు దరఖాస్తు చేసుకోగా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ పరిశీలన చేసింది. రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకున్న సృష్టి హాస్పిటల్ వనపర్తి, మహాలక్ష్మి పాలీ క్లినిక్ వనపర్తిలకు ఆమోదం తెలిపింది. కొత్తగా ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకున్న రాజు పాలీ క్లినిక్, రమేష్ పాలీ క్లినిక్ లకు కమిటీ ఆమోదం తెలిపింది. శ్రీవాసవి ఆయుర్వేద క్లినిక్, శ్రీనివాస డయాగ్నోస్టిక్, ఓంకార్ డయాగ్నోస్టిక్, పల్స్ ఆసుపత్రికి సంబంధించి బయో మెడికల్ వేస్టేజ్ ధృవీకరణ పత్రం గడువు సమీపిస్తున్న నేపథ్యంలో పెండింగ్లో పెట్టింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రులు నిబంధనలకు తు.చ. తప్పకుండ పాటించాలని, సకాలంలో రెన్యువల్‌కు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆసుపత్రులు, క్లినిక్‌లలో రేట్ ఛార్జ్స్ తప్పక ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీనివాసులు, డిఎస్పీ ఉమా మహేశ్వర రావు, ఇతర డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

15న ప్రత్యేక లోక్ అదాలత్

◆ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు

నారాయణపేట, అక్టోబరు31 ప్రభాతవార్త: నవంబర్ 15న రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమంపై సమీక్ష జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ పాల్గొన్నారు. వర్చువల్ మీటింగ్‌లో పెండింగ్లో ఉన్న క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు ఎన్ఐ యాక్ట్ కేసులు మ్యాట్రిమోనియల్ వివాదాలు మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసులు సివిల్ కేసులు, బ్యాంక్ రికవరీ సూట్లు మొదలైన వాటిని నవంబర్ 15న జరగనున్న ప్రత్యేకలోక్ అదాలత్‌లో పరిష్కరించేందుకు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా ప్రజలు తమ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవడం ద్వారాత్వరితగతిన న్యాయంపొందగలరు అని పేర్కొన్నారు. న్యాయమూర్తులు పోలీసు అధికారులు పరస్పర సమన్వయంతో 80 నుంచి 95 శాతం వరకు కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కోర్టుల్లో పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసే ఈఅవకాశాన్ని కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

◆ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్

కృష్ణ, అక్టోబరు 31 ప్రభాతవార్త: బాల్య వివాహాలపై ఎంపీడీవో ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు షేక్ సర్ఫరాజ్ మాట్లాడుతూ పద్దెనిమిది ఏళ్లు నిండకముందే బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం అని బాల్య వివాహం నిషేధ చట్టం2006 ప్రకారం పిల్లలను"పురుషుడు 21 సంవత్సరాలు పూర్తి కాని వ్యక్తి పద్దెనిమిది సంవత్సరాలు నిండని బాలికలకు పెళ్లి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శులతో పాటు స్థానిక యువత కూడా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిషోర్ కుమార్, ఎంపిఓ విజయలక్షి మ్మ, ఏఎస్ఐ సురేందర్‌బాబు, యువజన కాంగ్రెస్‌మండల అద్యక్షులు షేక్ సర్ఫరాజ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

లింగాల, అక్టోబరు 31 ప్రభాతవార్త: గ్రామాల్లో చిన్న మహిళా సంఘాలను బలోపేతం చేయాలని సిఆర్పీలు పద్మ, చిట్టెమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని చెంచు మహిళా సమాఖ్య కార్యాలయంలో సంఘాల సభ్యురాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఆర్పీలు పద్మ, చిట్టెమ్మ మాట్లాడుతూ గ్రామాల్లో సంఘాల బలోపేతం ఏ విధంగా చేస్తున్నారని సంఘం సభ్యురాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాలను ఉపయోగించుకొని విద్య, ఆరోగ్యం, వ్యవసాయం తదితర వంటివి బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిసిలు రాజు,రూప్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రం తనిఖీ

మహబూబ్‌నగర్, అక్టోబర్ 30,ప్రభాతవార్త: మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మోడ్రన్ హై స్కూల్‌ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో ఎస్.ఏ.1 పరీక్షలు నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధన గావించాలని అన్నారు.

నూతన ప్రాథమిక పాఠశాల మంజూరు

చిన్నంబావి, అక్టోబరు31 ప్రభాతవార్త: మండల కేంద్రంలో రత్నగిరి కాలనీలో చిన్నంబాయి గ్రామపంచాయతీకి నూతన పాఠశాల మంజూరు కావడం జరిగింది. ఇప్పటివరకు చిన్నంబావి గ్రామంలో ఎలాంటి పాఠశాల లేకపోవడంతో పలు సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీంతో 2026 వార్షిక సంవత్సరంలో నూతన పాఠశాల ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. మంజూరుకు సంబంధించిన ధ్రువ పత్రాలు ఎంఈఓ రాజేందర్రావుకు అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి ఎ.శేఖర్ మండల విద్యాశాఖ అధికారి బి.రాజేందర్రావు, మండల సమన్వయకర్త జగన్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు కె. శివశంకర్, సిఆర్పి రాజశేఖర్ పాల్గొన్నారు.

వేరుశనగ పంటల పరిశీలన

లింగాల,అక్టోబరు 31 ప్రభాతవార్త: మండలంలోని మాడాపూర్, మాగ్దుంపూర్ గ్రామాల్లో రైతులు సాగు చేసిన వేరుశనగ పంటలను శుక్రవారం పాలెం వ్యవసాయ శాస్త్రవే త్తలు శంకర్,శోభ పరిశీలించారు. ఈ వేరుశనగ విత్తనాలను నేషనల్ మిషన్‌ఆన్ ఎడిబుల్ ఆయిల్స్‌లో భాగంగా ఆయిల్స్ సిడ్స్ పథకం ద్వారా రైతులకు జిజెజి32 రకం విత్తనాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ రకంవిత్తనాలు కొందరి రైతుల పొల్లలో సక్రమంగా మొలక పెరుగుదల లేకపోవడం వల్ల వేరుశనగ పంటల నమునాను సేకరించి నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఏడిఎ చంద్రశేఖర్,ఎఓ అనిల్, వ్యవసాయాధికారి భారత్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

పటేల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి : కృష్ణ ఎస్ఐ

కృష్ణ, అక్టోబరు 31 ప్రభాతవార్త: ఉక్కుమనిషిగా ప్రసిద్ధి చెందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్ ఆధ్వర్యంలో ఏక్తా దివాస్‌లో భాగంగా రన్ ఫర్ యూనిటీ 2కే రన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను ఆదర్శంగా తీసుకొని జాతీయ సమైక్యతను, ఐక్యతను చాటడంలో స్ఫూర్తిగా నిలవాలని ఎస్ఐ నవీద్ యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హిందూపూర్ చౌరస్తా నుంచి కృష్ణ రైల్వే స్టేషన్ వరకు సాగిన 2కే రన్‌లో యువకులు పాల్గొన్నారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలు సర్దార్ వల్లభాయ్ పటేల్ వారసత్వాన్ని యువతరానికి అందిస్తాయని ఎస్సై నవీద్ అన్నారు.

జాతి ఐక్యతకు ప్రతీక పటేల్

- జడ్చర్లలో వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి

పటేల్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

జడ్చర్ల, అక్టోబర్ 31, ప్రభాత వార్త: భారత దేశ ఉక్కు మనిషి, జాతిఐక్యతకు ప్రతీక,సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా, జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని కూరగాయల మార్కెట్ సమీపంలో ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ జడ్చర్ల శాఖ ఆధ్వర్యంలో పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సర్దార్ పటేల్ గారి సేవలను స్మరించారు. దేశ ఏకతా, సమైక్యత కోసం ఆయన చేసిన త్యాగాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, సర్దార్ పటేల్ గారి నాయకత్వం వల్లే దేశం ఒక్కటైందని, ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారాదేశాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎడ్ల అమర్నాథ్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చల కృష్ణయ్య, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి పట్టణ కార్యదర్శి వెంకట్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకట్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనాథ్, కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు మురళీకృష్ణ, మధు,గుండప్ప గణేష్, పరశురాం, రవితేజ, అంజలి, ఆంజనేయులు పాల్గొన్నారు.

కృష్ణ, అక్టోబరు 31 ప్రభాతవార్త: క్రిష్ణ మండల కేంద్రంలో బీజేపీ క్రిష్ణ,మాగనూర్ ఉమ్మడి మండలశాఖ ఆధ్వర్యంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కరిమని తిమ్మప్ప, ఉపాధ్యక్షులు డీకే కిష్టప్ప, నారాయణ బాట్ శంకప్ప, మోహశంకర్, శంకర్, లింగయ్య శెట్టి, వడ్ల మారెప్